క్లుప్తంగా

1350 మందికి పింఛన్‌ల పంపిణీ

మొగల్తూరు : సామాజిక పింఛన్లను బ్యాంక్ ఖాతాలున్న వారికి వారి ఖాతాలో జమచేయాలని, లేని వారికి వారి ఇంటికి వెళ్లి ఇవ్వాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రావడంతో ఉద్యోగులు వారి ఆదేశాలు పాటించారు. మొగల్తూరు మండలంలో సుమారు 10,844 మంది పింఛన్ దారులుండగా, బ్యాంక్ ఖాతాలు లేని వారు 3103 మంది ఉన్నట్లు గుర్తించారు. బుధవారం మండలంలోని 20 సచివాలయాల పరిధిలోని ఉద్యోగులు 1350 మందికి పింఛన్‌లు అందించారని, మిగిలిన వారికి రేపటిలోగా అందచేస్తామని ఎంపీడీఓ వి.బాబ్జిరాజు తెలిపారు.

జగనన్న సంక్షేమ పథకాలకు మద్దతు తెలపాలి



బేడ, బుడగ జంగాల వారితో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న

మొగల్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనందరి జీవితాల్లో వెలుగులు నింపాయని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న కొనియాడారు. మొగల్తూరులో నివసిస్తున్న బేడ, బుడగ, జంగం కులస్తులతో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంచార జాతులమైన తమను ఎస్సీలుగా గుర్తించడం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మనమంతా సంపూర్ణ మద్దతు పలకాలన్నారు. సమావేశంలో నాయకులు పడవల సత్యనారాయణ, కుక్కల కృష్ణ మోహన్, పత్రి బోడియ్య, కుమారి పిచ్చయ్య, దుర్గారావు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చులపై నిరంతర పర్యవేక్షణ

నరసాపురం: ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు చేసే ఖర్చులపై నిరంతరమైన, కచ్చితమైన పర్యవేక్షణ ఉంటుందని నరసాపురం, పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు మోహల్ అగర్వాల్ పేర్కొన్నారు. బుధవారం నరసాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సదరు నియోజకవర్గాల అభ్యర్థులు, ఏజెట్లతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల ఆర్థిక లావాదేవీలు, నగదు బట్వాడా, మద్యం తరలింపు వంటి అంశాలపై కచ్చితమైన నిఘా ఉంటుందని చెప్పారు.

8 మంది వలంటీర్ల రాజీనామా

మొగల్తూరు: మండలంలోని పాతపాడు గ్రామంలోని సచివాలయ పరిధిలో ఎనిమిది మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు బుధవారం విలేకరులకు తెలిపారు. వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. దీంతో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరకు 77 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు.

ఘనంగా మేడే

మొగల్తూరు: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వం కార్మికుల చట్టాలను, వారి హక్కులను కాలరాసేలా చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదూరి సాంబమూర్తి, యడ్ల చిట్టిబాబు,వీరా పాండు, కొత్తపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నరసాపురంలో

నరసాపురం: పట్టణంలో బుధవారం ప్రపంచ కార్మికదినోత్సవం మేడే వేడుకను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో జండా ఆవిష్కరణలు చేశారు. బస్టాండ్‌లో కార్మికసంఘాలు ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్మికసంఘాల నాయకులు నెక్కంటి సుబ్బారావు, కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు నారాయణరావు,, పొన్నాడ రాము నాయకత్వం వహించారు.

నరసాపురం.. ఆరోగ్య తీరం

అధునాతన వసతులతో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం

తీర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు



ఆసుపత్రి లోపల వైఎస్సార్ విగ్రహం



ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఎక్స్‌రే యూనిట్

నేను రాను బిడ్డో...సర్కారు దవాఖానకు.. అంటూ సాగే పాట ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులను ప్రతిబింబిస్తూ వినిపించేది. రోగమొస్తే సర్కారు ఆసుపత్రికి వెళ్లడానికి జనం భయపడే పరిస్థితి. అయితే పేదోడి వైద్యానికి పెద్దపీట వేస్తూ గత 5 ఏళ్ల నుంచి సాగుతున్న జగన్ సర్కార్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాల విషయంలో గణనీయమైన మార్పు వచ్చింది. నరసాపురం 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణంతో పాటు అందులో కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన సదుపాయాలు ఇందుకు ఉదాహరణ. టీడీపీ హయాంలో ఏ అభివృద్ధికీ నోచుకోని, కనీసం వైద్యుల పోస్టులు కూడా భర్తీ కాకుండా ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. ఆర్థోపెడిక్ నుంచి ప్రసూతి విభాగాల వరకు వైద్య సేవలు మెరుగుపరిచారు. నరసాపురం చుట్టుపక్కల గ్రామాలు, ముఖ్యంగా తీరగ్రామాల వారికి ఇప్పుడు ఓ పెద్ద కార్పొరేట్ ఆసుపత్రి అందుబాటులో ఉంది. గతంలో పెద్దరోగమొచ్చినా, యాక్సిడెంట్ అయ్యి ఆపరేషన్ అవసరమైనా ఏలూరు, కాకినాడ, విజయవాడకు పరుగులు పెట్టాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ బాధలేకుండా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక 2020లో రూ.13 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టి 2021 నవంబర్‌లోనే పూర్తి చేసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో అందే సేవలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

– నరసాపురం



నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి



ప్రసూతి విభాగానికి సంబంధించిన ఆపరేషన్ థియేటర్



ఆసుపత్రిలో రెండో ఆపరేషన్ థియేటర్



ప్రసూతి విభాగంలో చికిత్స పొందుతున్న గర్భిణులు



రిసెప్షన్‌లో పేర్లు నమోదు చేసుకుంటున్న అవుట్ పేషెంట్స్

సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి మేలు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మన రాష్ట్రానికి మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రచారం చేశారు. అందరినీ పలుకరిస్తూనే తమ ప్రభుత్వాన్ని ఎందుకు మళ్లీ గెలిపించాలో? వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక పక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని, పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు ప్రతి గ్రామంలో సంక్షేమంతోపాటు అభివృద్ధిని కూడా అందించామన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షమ పాలనను అందించిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. జగనన్న ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమపాలన, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికల్ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.





లక్ష్మణేశ్వరంలో పర్యటిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు , మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్న శ్రీకృష్ణంరాజు

తండ్రికి మద్దతుగా శ్రీకృష్ణంరాజు ప్రచారం

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని వైఎస్సార్‌సీపీ నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు అన్నారు. లక్ష్మణేశ్వరం గ్రామంలోనే మరోవైపు పార్టీ నాయకులతో కలసి ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్ల లో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చాగంటి సత్యనారాయణ, అంద్రాజు చల్లారావు, అందే సత్యనారాయణ, కడలి రాంబాబు, బిళ్ల బ్రదర్స్, మత్తే సువర్ణరాజు, ముద్దాల సురేష్, దేశంశెట్టి సురేష్, కోలపర్తి రామకృష్ణ, కడలి ఆదినారాయణ, బర్రి శంకర్, గుండుబోయిన రామకృష్ణ, బాలం మల్లేశ్వరరావు, కడలి పద్మరాజు, పెదశింగు శంకర్, కట్టా శంకర్, కడలి గంగాచలం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దొంగ హామీలను నమ్మవద్దు



13వ వార్డులో వృద్ధురాలితో మాట్లాడుతున్న శారదావాణి

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే కచ్చితంగా అమలు చేస్తారని నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి ఓటర్లకు చెప్పారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి బుధవారం పట్టణంలోని 13వవార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో భూటకమని చెప్పారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ అంటూ ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. ముదునూరి గత ఐదేళ్ల నుంచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు. నియోజకవర్గం రూపురేఖలు మారే విధంగా అభివృద్ధి పనులు చేసి చూపించారని చెప్పారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, షేక్ బులిమస్తాన్, వార్డు ఇన్‌చార్జ్ తోట తాతాజీ, కడలి పెద్దిరిజు, గంటా షణ్ముక్, తోట సతీష్, కడించర్ల రాంబాబు, ఎండీ ఖాలీబ్, ఎండీ బషీర్ అహ్మద్ ఖాన్, ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



సీతారాంపురం నార్త్ గ్రామంలో మేం సిద్ధం అంటూ ప్రచారం చేస్తున్న దృశ్యం



23వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ రామసీత



ఎల్చీచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

గ్రామాల్లో ప్రచార జోరు

మొగల్తూరు: రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును, పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు అందే భుజంగరావు ఓటర్లను కోరారు. బుధవారం పేరుపాలెం నార్త్ పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఆయన వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భుజంగరావు మాట్లాడుతూ మనందరకీ సంక్షేమ పథకాలు అందించాలన్నా, మన గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా మన ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కటికల సూర్యారావు, చల్లా రామరాజు, కవురు సాయి, నేదునూరి శ్రీను, జానకీ రామ సుబ్రమణ్యం, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణంలో..

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫేస్టో నమ్మదగిందని పట్టణంలోని 23వవార్డు కౌన్సిలర్ కావలి రామసీత అన్నారు. బుధవారం ఆమె వార్డులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గెలుపుకోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు గతంలో మాదిరిగా అమలు చేయని హామీలు ఇస్తున్నారని చెప్పారు. థకాలు సక్రమంగా మన ఇళ్లకు అందాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలని సూచించారు. ఆమె వెంట పార్టీ నాయకులు కావలి నాని, కావలి నాగరాజు తదితరులు ఉన్నారు.



పేరుపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com



క్లుప్తంగా

అండగా నిలిచే వ్యక్తి శ్రీరంగనాథరాజు


పెనుగొండలో ప్రచారం నిర్వహిస్తున్న రంగనాథరాజు తనయుడు నరేష్ రాజు

పెనుగొండ: అన్ని వర్గాలను సమానం చూస్తూ అందరికీ అండగా నిలిచే వ్యక్తి శ్రీరంగనాథరాజు అని, అండగా నిలిచి విజయం అందించాలని ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు. బుధవారం పెనుగొండలో బస్టాండ్ ఏరియా, రెల్లీ పేట, గుబ్బల గూడెం, వంతెన వీధి, శివాలయం వీధి, లింగాల వీధి, కన్యకపరమేశ్వరి ఆలయం వీధి, చెట్లపల్లెవారి వీధిల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతి నీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను, బాలం సత్తిరాజు, పంచాయతీ సభ్యులు పిల్లి చాముండి, దొమ్మేటి దేవి రాజేష్, వెలగల శ్రీనివాస రెడ్డి, సిద్ధిరెడ్డి స్వాతి రామకృష్ణ పాల్గొన్నారు.

దళితులంతా అండగా నిలవాలి


ఏనుగువానిలంకలో ప్రచారం చేస్తున్న దృశ్యం

యలమంచిలి: దళితుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దళిత కులాలన్నీ అండగా ఉండాలని శాంతమ్మ ట్రస్ట్ చైర్మన్ కలిగితి విజయ్ ప్రసాద్ కోరారు. ట్రస్ట్ తరఫున ఆయన దళిత సంఘాల నాయకులతో కలసి బుధవారం ఏనుగువానిలంక, యలమంచిలిలంక, బాడవ, నేరేడుమిల్లి గ్రామాలలో పర్యటించి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సాదే మనోజ్, మోకా నరసింహారావు, విప్పర్తి నవీన్, జల్లి నాగేశ్వర రావు, జవదాల సువర్ణరాజు, పాలపర్తి ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనకు అండగా ఉండాలి


మల్లిపూడిలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెనుమంట్ర: మండలంలోని మల్లిపూడిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జగనన్న ప్రభుత్వం వచ్చాక మల్లిపూడి గ్రామంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్నకు ఎందుకు ఓటు వేయాలో వివరించి ప్రచారం చేసి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించి జగనన్నను మరోసారి సీఎంను చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి గోపాలకృష్ణారెడ్డి, గుడిమెట్ల బాలగంగాధర్‌రెడ్డి,వెలగల సత్యనారాయణరెడ్డి, గుడిమెట్ల యల్లారెడ్డి, జీవీ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు గుడాల గోపి మోటార్ సైకిల్ ర్యాలీ

పాలకొల్లు అర్బన్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఉదయం 8గంటలకు పాలకొల్లు మండలం వరిధనం గ్రామం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరిధనం నుంచి మోటార్ సైకిల్ ప్రారంభమై పెదమామిడిపల్లి, దిగమర్రు, కొత్తపేట, సగంచెరువు, గోరింటాడ, ఆగర్రు, చందపర్రు, ఆగర్తిపాలెం, వెలివెల, లంకలకోడేరు, భగ్గేశ్వరం, పూలపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహిస్తారని పేర్కొన్నారు.


ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పెనుగొండలో వాసవీ మాత పంచలోహ విగ్రహం

- విలక్షణంగా ఆచంట నియోజకవర్గం
- ఆధ్యాత్మిక ప్రశాంతతకు నిలయం
- ప్రత్యేక ఆకర్షణగా గోదావరి అందాలు



రామేశ్వర స్వామి ఆలయం

ఆచంట.. సిరుల పంట

పెనుగొండ: ఆచంటేశ్వరుడు కొలువై ఉన్న ఆచంట కేంద్రంగా ఏర్పడిన ఆచంట నియోజకవర్గం జిల్లాలో విలక్షణమైన నియోజకవర్గం. కమ్యూనిస్టులు పట్టు ఉన్న నియోజకవర్గ క్రమేపీ ఇతరులూ పాగా వేశారు. వాసవీ మాత జన్మస్థలమైన పెనుగొండ, చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఆచంట, రెండవ శ్రీరంగంగా పేరుగాంచిన కేశవ స్వామి కొలువై ఉన్న కొఠాలపర్రు వంటి పుణ్యక్షేత్రాలు నియోజకవర్గంలో ఉన్నాయి. దేశంలోనే వరిసాగుకు అత్యధికం విత్తనాలు అందించిన మార్టేరు వరిపరిశోధన సంస్థ ఇదే నియోజకవర్గంలో ఉంది. అంతర్జాతీయ క్రీడాకారులను అందించిన మార్టేరు గ్రామమూ ఇక్కడే ఉంది. ఇలా అన్ని రంగాల్లోనూ ఆచంట నియోజకవర్గం విలక్షణతను చాటుకుంది.

భౌగోళిక స్వరూపం, సరిహద్దులు....

286 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నియోజకవర్గం విస్తరించి ఉంది. తూర్పున వశిష్ట గోదావరి, పడమర తణుకు నియోజకవర్గం, ఉత్తరాన ఎన్‌హెచ్–5 జాతీయ రహదారి, దక్షిణాన పాలకొల్లు నియోజకవర్గం సరిహద్దులుగా ఉన్నాయి. ఆచంట మండలంలో 12 గ్రామాలు, పెనుగొండలో 14, పెనుమంట్రలో 18, పోడూరులో 8 గ్రామాలు ఉన్నాయి.

విద్య, వైద్య సౌకార్యాలు

పెనుగొండలో ప్రసిద్ధి చెందిన ఎస్‌వీకేపీ డిగ్రీ, పీజీ కళాశాలలు, ఆచంటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కళాశాల, పోడూరులో కల్నల్ డీఎస్ రాజు పాలిటెక్నిక్ కళాశాల, పెనుమంట్ర మండలంలో రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలు, డైట్, బీఈడీ, పీఈటీ కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. ఆచంట,పెనుగొండలలో సీహెచ్‌సీలు, ఆచంట మండలంలో రెండు, పెనుగొండలో రెండు, పెనుమంట్రలో రెండు పీహెచ్‌సీలు అందుబాబులో ఉన్నాయి. ఇవి కాకుండా ఆయా మండలాలలో పలు ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి.


పెనుగొండలో వాసవీ మూలవిరాట్ శ్రీనగరేశ్వర మహిషాసురమర్దని వాసవీ ఆలయం

మొత్తం లబ్ధిదారులు
476619
డీబీటీ ద్వారా
రూ. **1048.06** కోట్లు
నాన్ డీబీటీ ద్వారా
రూ.**485.67** కోట్లు

ప్రసిద్ధ ఆలయాలు–పర్యాటక కేంద్రాలు

నియోజకవర్గం పర్యాటక కేంద్రంగానూ, ప్రసిద్ధ ఆలయాలతో భాసిల్లుతోంది. రాష్ట్రంలోనే పెద్ద పేరున్న పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరి ఆలయం, వాసవీధామ్, ఆచంటలోని జైన దేవాలయం, పెదమల్లంలోని మాచేనమ్మ అమ్మవారు. ఆచంటేశ్వరస్వామి వారి ఆలయం, పెనుమంట్రలోని నత్తా రామేశ్వరస్వామి, జుత్తిగలోని సోమేశ్వరస్వామి వారి ఆలయాలు ప్రముఖ ఆలయాలుగానూ పర్యాటక కేంద్రాలుగానూ విరాజిల్లుతున్నాయి.

క్రీడలకు స్ఫూర్తి


క్రీడలకు, క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చే నియోజవర్గంగా ఆచంటను చెప్పవచ్చు. పరుగుల రాణి సత్తి గీత ఆచంట నియోజకవర్గానికి చెందిన వారే. రాష్ట స్థాయిలో మార్టేరులో బాస్కెట్‌బాల్, ఆచంటలో వాలీబాల్ పోటీలు నిర్వహించి క్రీడలను ప్రోత్సహించడం ఇక్కడి క్రీడాకారులకు అలవాటే. నేడు అంతర్జాతీయ వాలీబాల్, బాస్కెట్ బాల్ పోటీలలో నియోజకవర్గానికి చెందిన పలువురు స్థానం సాధించారంటే అతిశయోక్తికాదు.

ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం పేరు	లబ్ధిదారులు	రూ.కోట్లల్లో
జగనన్న అమ్మ ఒడి	23,255	98.60
జగనన్న విద్యా దీవెన	13,947	42.10
జగనన్న వసతి దీవెన	10,847	17.45
వైఎస్సార్ రైతు భరోసా	25,460	112.90
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	14,682	29.87
సున్నా వడ్డీ పంట రుణాలు	11,543	2.78
ఇన్‌పుట్ సబ్సిడీ	9211	6.39
వైఎస్సార్ మత్స్యకార భరోసా	1152	4.59
వైఎస్సార్ పింఛన్ కానుక	35164	310.85
వైఎస్సార్ చేయూత	14248	60.42
వైఎస్సార్ ఆసరా	40961	162.20
డ్వాక్రా సున్నా వడ్డీ	49619	27.24
వైఎస్సార్ కాపు నేస్తం	3629	15.89
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2839	7.54
వైఎస్సార్ కల్యాణమస్తు	135	0.91
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	8226	37.01
ఆరోగ్యశ్రీ ఆసరా	5229	03.60
హౌసింగ్	6470	74.01
వైఎస్సార్ బీమా	610	10.80
వైఎస్సార్ వాహనమిత్ర	1244	3.54
నేతన్న నేస్తం	300	2.34
జగనన్న చేదోడు(రజకులు,టైలర్లు)	1498	3.28
కోవిడ్ సహాయం	63025	6.24
జగనన్న తోడు(వడ్డీ)	5799	2.69
ఇళ్ల స్థలాలు	10768	260.07
జగనన్న విద్యాకానుక	12647	08.84
విద్యార్థులకు బైజూస్ కంటెంట్	2181	2.25
జగనన్న తోడు(రుణాలు)	10560	19.18
జగనన్న గోరుముద్ద	12693	12.48
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	13611	26.46
ఇంటింటికీ రేషన్	63886	154.09
కంటివెలుగు	1180	2.28

రాజకీయ పోరు

1962 నుంచి 2004 వరకూ ఆచంట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంగా ఉంది. 2009లో డీలిమిటేషన్‌లో భాగంగా జనరల్‌కు మార్చారు. 1962 నుంచి 1978 వరకు కాంగ్రెస్‌కు కామ్రెడ్‌ల మధ్య పోరు సాగింది. 1983లో టీడీపీ ఆవిర్భావంతో ఇక్కడ పరిస్థితి మారింది. 1985, 1989, 1994 ఎన్నికలలో టీడీపీ, సీపీఎంల పొత్తులో భాగంగా సీటు సీపీఎంకు కేటాయించారు. టీడీపీ అండతో సీపీఎం అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 1999 సీపీఎం, టీడీపీల మధ్య పొత్తు లేకపోవడంతో తొలిసారిగా సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీ జరిగింది. అప్పటికి రెండు సార్లు గెలుపొందిన దిగుపాటి రాజగోపాల్ (సీపీఎం) నుంచి బరిలోకి దిగి డిపాజిట్ కోల్పోయారు. తెలుగుదేశం చాలా కాలం తరువాత నేరుగా బరిలోకి దిగి ఘన విజయం సాధించింది. 1967లో ఇక్కడి నుంచి గెలుపొందిన దాసరి పెరుమాళ్లు కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా పనిచేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2009లో వెనుకబడిన తరగతులకు చెందిన పితాని సత్యనారాయణకు జనరల్ నియోజకవర్గమైన ఆచంట టికెట్ ఇచ్చి తెలుగుదేశం కంచుకోటను బద్దలు కొట్టించారు. 1978 తర్వాత 2009లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. అంతే కాకుండా పితానికి మంత్రి వర్గంలో చోటు కల్పించారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నుంచి విజయం సాధించిన చెరుకువాడ శ్రీరంగనాథరాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పని చేశారు.


వాసవీ శాంతి ధాం

ఓటర్ల వివరాలు

జనాభా 2,33,736
ఓటర్లు 1,78,667
పురుషులు 88,319
మహిళలు 90,348


ఆచంట నియోజకవర్గం మ్యాప్


కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపే సిద్ధాంతంలోని గోదావరి వారధులు

మోడల్ పట్టణంగా పాలకొల్లు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు పట్టణాన్ని రాష్ట్రంలోనే మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఓటర్లకు హామీ ఇచ్చారు. పట్టణంలోని 28వ వార్డు గుత్తులవారిపేట, క్రిస్టియన్‌పేట, బోళ్లవారి లేఅవుట్, గూడ్స్ షెడ్ ప్రాంతాల్లో బుధవారం గుడాల గోపి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. పట్టణాన్ని సుందరీకరణ చేయడానికి ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నానన్నారు. పట్టణాన్ని పీడిస్తున్న మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తారన్నారు. అలాగే నిరుపయోగంగా ఉన్న పార్కులను పచ్చని చెట్లతో సుందరీకరణ చేయడానికి కృషి చేస్తానన్నారు. పాలకొల్లును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడునడపన గోవిందరాజుల నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు, వార్డు నాయకులు కర్రా జయసరిత, జోగి వెంకటేశ్వరరావు, బొక్కా గంగాధరరావు, గోపి తనయుడు గుడాల సాయిబాలాజీ తదితరులు పాల్గొన్నారు.


గవరపేటలో ఓటు అభ్యర్థిస్తున్న టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు, గుడాల గోపి భార్య మంగతాయారు

గవరపేట, దగ్గులూరులో....

వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల గోపిని గెలిపించడం ద్వారా సీఎం జగన్‌కి బహుమతిగా ఇవ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు కోరారు. గోపికి మద్దతుగా బుధవారం ఆయన గోపి భార్య మంగతాయారుతో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు గుడాల గోపి భార్య ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెట్టి తన భర్తను గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేయాలని కోరారు. ప్రచారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చెరుకూరి సత్యవర్మ (పండురాజు), పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, గ్రామ సర్పంచ్‌లు విశ్వనాథం కనకభద్రం, పొలిమేర వెంకటేశ్వరరావు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, నాయకులు బొడ్డేటి సూర్యనారాయణ, మళ్ల జాన్‌బాబు, యల్లపు వెంకటరమణ పాల్గొన్నారు.

చెప్పింది చేయడమే జగనన్న నైజం


కర్రి గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: చెప్పిందే చేయడం, చేసిందే చెప్పుకోవడం జగనన్న నైజమని, అసత్య ఆరోపణలతో ష్యూరిటీ లేని గ్యారంటీలతో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చంద్రబాబు నైజమని జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. జగనన్న పథకాలకు పేర్లు మార్చి కూటమి నాయకులు తమ మేనిఫెస్టోను ప్రకటించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

శ్రీరంగనాథరాజుకు మద్దతు

పోడూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడుచెరుకువాడ శ్రీరంగనాథరాజుకు అంబేడ్కర్ సేన వ్యవస్థాప అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, ఉపాధ్యక్షుడు బళ్ల రాజశేఖర్‌లు మద్దతు తెలిపారు. తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో వారిరువురితో పాటు అంబేడ్కర్ సేన సభ్యులు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో కోట రత్నం రాజు, యడ్ల రమేష్, తెన్నేటి సామ్యేల్, గోగులమండ దాసు, సురేష్ పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పాలకొల్లు డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం

పెనుగొండ: గెలుపు ధీమాతో ఆచంట నియోజకవర్గంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు బుధవారం ప్రచారాన్ని ఉరకలెత్తించారు. ఆచంటలోని చినపేట, కొత్తూరు సెంటర్, కాపుల పాలెం, బొంతువారి పాలెం, మానేవారి పాలెం, కోనుపోతు గుంట, రావి గుంట, బాలంవారి పాలెం, కసరగుంటల్లో ప్రజలను పలకరిస్తూ, వారి యోగ క్షేమాలు కనుక్కొంటూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. వృద్ధులకు ఫించన్ బెంగ వద్దంటూ, రైతుల ధాన్యం పట్టుబడుల వద్ద రైతుల యోగ క్షేమాలు ఆరాతీస్తూ, అక్క చెల్లెమ్మలకు వడ్డీలేని రూ.3 లక్షల రుణం అందిస్తామంటూ, గీత కార్మికులకు చేదోడుగా ఉంటామంటూ భరోసా ఇస్తూ ఆత్మీయ పలకరింపులతో ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై కూటమిలోనే లుకలుకలు ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జనరల్ కార్యదర్శి, ఉంగుటూరు, ఉండి పరిశీలకుడు దిరిశాల కృష్ణ శ్రీనివాస్, జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీలు ఉల్లం జ్యోతి రామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, దేవస్థానం చైర్మన్ వేమన అప్పారావు, కడలి వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.


ఆచంటలో మహిళకు షేక్ హ్యాండ్ ఇస్తున్న శ్రీరంగనాథరాజు

పాలకొల్లు నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

